సాధారణ ఎన్నికల్లో ప్రజాసోషలిస్టుపార్టీ వైఖరి

[రాబోయే జనరల్ ఎన్నికల్లో ప్రజాసోషలిస్టుపార్టీ వైఖరి ఏ విధంగా వుంటుందో వివరిస్తూ ఆ పార్టీ జాతీయ కార్యవర్గం ఇటీవల ఒక ప్రకటన చేసింది రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు అయిన శ్రీ భూపేష్‌గుప్త ఆ ప్రకటనలోగల అంతర్యాన్ని వివరిస్తూ, ఇటీవలికాలంలో ప్రజాసోషలిస్టుపార్టీ అనుసరించినగుడ్డికమ్యూనిస్టు వ్యతిరేకతను, విచ్ఛిన్నకరవిధానాన్ని ఈవ్యాసంలో విమర్శించారు]

పి యస్ పి జాతీయ కార్యవర్గం గత నెలలో మద్రాసులో సమావేశం జరిపింది ఆ సమావేశం "ఎన్నికలపట్ల వైఖరిని వివరించే ప్రకటనను" ఆమోదించింది. పదాడంబరముతో కూడిన ఆ ప్రకటన ఈ క్రింది వాక్యాలతో ప్రారంభమైంది.

గత పన్నెండు సంవత్సరాల కాంగ్రెసు పాలనలో, దురదృష్ట వశాత్తూ మనప్రజలుచవిచూచిందిది 'ప్రజాస్వామ్యమంటే జాప్యం! సోషలిజంఅంటే కొన్ని కొత్త సిమ్మెంటు ఫ్యాక్టరీలూ, ఉక్కు ఫ్యాక్టరీలూ! తటస్థ విధానమంటే పొరుగువారిదురాక్రమణనూ, అన్యాయాన్ని అవమానపూరితంగా సహించి ఊరుకోవడం ఈ విధానాలకు బదులుగా, సాంఘికోద్దేశ్యమూ, జాతీయప్రయత్నమూగల ప్రత్యామ్నాయ వెలుగు నందించడం అనేది ప్రస్తుతం అవశ్యకత'

రాజకీయ చిత్తశుద్ధిపై ఈ ప్రకటన ఒక వ్యాసం అనేది నిస్సందేహం గత జనరల్ ఎన్నికలనాటి నుండీ, పి యస్ పి తన విచ్ఛిన్నకర, హీనమైన పాత్రను యీ ప్రకటనతో కప్పి పుచ్చుకోవాలనుకుంది కాని, యీ ప్రకటనలో క్రియాత్మకమైన దేదీలేదు

"ప్రజాస్వామ్యాన్ని బలపర్చడం చేయుటకు మీరేంచేశారు? జాప్యాన్ని అరికట్టడానికి మీరేంచేశారు? సోషలిజం లక్ష్యం పురోగమించడానికి, లేదా తటస్థ విధానాన్ని నిలబెట్టేందుకుగానీ మీరేం చేశారు?" అని ప్రజలు యీ ప్రకటన చదివినతర్వాత తమను ప్రశ్నించవచ్చునేమో అన్న భయం. పి యస్ పి కార్యకర్తలకి అసహనం కల్గించా అనిపిస్తుంది. రాజకీయ పార్టీలనూ, వాటి వాయకులనూ, వారి వాగాడంబరాన్నీ బట్టిగాక, చేతలనుబట్టి ప్రజలు నిర్ణయాలు చేస్తారని అందరూ తెలుసు. అటువంటిపుడు యీ పరిస్థితిలో పి. యస్ పి. ఎలా నిలబడగలదు?

ప్రజాస్వామ్య సంరక్షణ

ప్రతివారూ మన ప్రజాస్వామ్యం భవిష్యత్తుపై గురించి ఆందోళన చెందుతున్నారు ప్రజాస్వామ్యం ముఖ్య సమస్య "జాప్యం" మాత్రమేనని సూచించడమంటే అసలు విషయాన్ని విస్మరించడమవుతుంది. అయితే, జాప్యమన్నది లేదనికాదు నిజానికి జాప్యమన్నది కాకలసినంత ఉంది కాని పైన చెప్పిన జాప్యం ఎక్కడనుండి ఉద్భవిస్తోంది? ఆ వైఫల్యం ప్రభుత్వాలపై దేశపరిపాలనలో ప్రజాబాహుళ్యాన్ని ఒక చురుకైన శక్తిగా తయారు చేయాలి, అందుకు ఆ ప్రజలను దేశ పాలనలో ఎక్కువగా పాల్గొనేట్లు చేసేటందుకుగాను ప్రభుత్వం దేశ వ్యవహారాలనూ, ఆర్థిక, సాంఘిక జీవనాన్ని మలచడంలో విఫలమైంది.

అయితే, దేశ వ్యవహారాల్లో ప్రజలొక చురుకైన శక్తిగా రూపొందే పాత్రా, అవకాశమూ వారికి నిరాకరింపబడడం, నిరంకుశ విధానానికి వైభోగం కల్పింపబడి, అంతులేనంతగా ఆ విధానం దృఢతరం చేయబడడమూ, ప్రజలు నిజంగా చూసిందిదీ ప్రజాస్వామ్య సూత్రాలనూ, విలువలనూ లెక్క చేయలేదు ప్రజాస్వామ్యసంస్థలను కుంచించుటకూ, వికృతం చేయుటకూ ప్రయత్నం జరిగింది

ఆంధ్రదేశాడు, కార్మిక ప్రజల హక్కులూ, స్వత్వాలపైనా దారుణమైన దాడులుకూడా ఈ విధానానికి తోడైనాయి చివరకు రాజ్యాంగం పైనకూడా దాడులు జరిగాయి మన రాజకీయ జీవితములో జరిగిన యీ వాస్తవాలను పి ఎస్ పి ఒకవేళ పక్కకు పెట్టివేయ దల్చుకోవచ్చు; అందుకు కారణమూ ఉంది. ఎందుకల్లనంటే, ఆ విషయంలో పి. ఎస్ పి. ఏమంత పవిత్రంగాలేదు కనుక. ప్రజాస్వామ్య లక్ష్యానికి ఒక నియమబద్ధ పద్ధతిలో విద్రోహం చేసిన రికార్డు పి యస్. పి కి ఉంది ఉదాహరణలకు కొదవలేదు.

ఈ మధ్యకాలంలో భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై, కేరళలో అత్యంతమైన నీచమైన దాడి జరిగింది. ఆ రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధమైన, హింసాపూర్వక ఉద్యమం సాగింపబడింది. న్యూఢిల్లీలో ఒకే కుట్రసాగింది. ఎన్నికైన ప్రభుత్వం రద్దుచేయబడింది. అందుకు కారణం ఏమిటంటే చాలా చిన్నది ఆ ప్రభుత్వం కమ్యూనిస్టు ప్రభుత్వం కాబడమే, ప్రజాస్వామ్య వ్యతిరేక, స్వార్థశక్తుల ఆజ్ఞలను కమ్యూనిస్టు ప్రభుత్వం నిరాకరించడమే.

ప్రజాస్వామ్యంపై జరిగిన యీ దారుణమైన దాడి సరిగా అలోచించే ప్రజలందరినీ (కాంగ్రెసు వారనే మినహాయింపు ఏమీ లేకుండా) ఆగ్రహ పరిచింది కాని ఈ సందర్భంలో పి యస్ పి నిర్వహించిన ఆ ఘనమైన పాత్ర ఏమిటో జగద్విదితమే! అభివృద్ధి నిరోధకశక్తి పోరాటానికి అగ్రగామిగా ఉంది. పి.యస్ పి. అన్ని సూత్రాలనూ, సాంప్రదాయాలనూ గాలిలో విడిచిపెట్టేసింది కాంగ్రెసు పుణ్యమా అంటూ యిప్పుడు కేరళ రాష్ట్రి ముఖ్యమంత్రియైన పి యస్ పి నాయకుడు శ్రీ పట్టంథానుపిళ్లె బహుశా 'ప్రత్యామ్నాయ వెలుగేమో' కాని ఆనాడు ఆయన 'సాంఘిక ఉద్దేశమూ, జాతీయాభివృద్ధి' కే వెలుగు మాత్రం కాదుసరికదా, వచ్చి అవకాశవాదానికీ, విద్రోహానికీ వెలుగు

ప్రజాస్వామ్యంపట్ల పి యస్. పి కి గల శ్రద్ధకు మరో ఉదాహరణ, 1959 జూలై - ఆగస్టు మాసముల్లో జనరల్ తిమ్మయ్య, పార్లమెంటు ఆధ్యక్షతను సమావేశపర్చా ప్రధాన మంత్రికీ, తదితరులకూ లేఖ వ్రాశాడు అప్పుడు పి. యస్ పి పార్లమెంటరీ వ్యవస్థ సంరక్షణార్థం నిలబడిందా, లేక పలాయనమంత్రం పఠించి మరోదానికై పరుగెత్తిందా? ఆ క్రుతతో మూ, ఆందోళనతోనూ ఏమి జరుగుతుందా అని ఎదురుచూస్తున్న ఆ సమయంలో, పి యస్ పి నాయకులు జనరల్ తిమ్మయ్యకు వెన్నుపోటుపొడిచి దాడి సాగించారు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదికి వ్యతిరేకంగా, స్పష్టంగానే వారు నిలబడ్డారు. ఆ సమయంలో జనరల్ తిమ్మయ్య పి యస్ పి గనుక విజయం పొందిఉంటే, బహుశా ఆనాటితో భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థ అంత్యానికి ప్రస్తావన జరిగిఉండేది.

1959 ఆగస్టులో పశ్చిమ బెంగాల్‌లో బ్రహ్మాండమైన ఆహారోద్యమం సాగుతూన్నప్పుడు, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉద్యమాన్ని ఆకలితో అల్లాడిపోతూన్న రైతులరక్తంలో ముంచివేద్దామని ప్రయత్నం చేసుకుంటోంది అప్పుడు ఆ రాష్ట్రానాయకధురీణుడే పి.యస్ పి. నాయకుడు డాక్టర్ పి సి. ఘోష్, ముఖ్యమంత్రి శ్రీ బి సి. రాయ్‌తో రహస్యమంతనాలు సాగించాడు. ఆయ నంతటితో ఆగలేదు. నమ్మి లేనమ్మండి, లేకపోతేలేదు ఆయన, ముఖ్యమంత్రితో కలసి; సంయుక్తంగా ఆహారోద్యమానికి వ్యతిరేకంగా ప్రకటన చేశాడు దాంతో ఈ ప్రకటనను ఆధారం చేసుకుని ముఖ్యమంత్రి ఉద్యమాన్ని ఖండించడమేగాక, వందలాది అతివాద కార్యకర్తలను అరెస్టు చేయించాడు, ఆ తర్వాత కలకత్తా వీధుల్లో దారుణహత్యాకాండ సాగించి 80 మంది స్త్రీ పురుషులనూ, పిల్లలనూ పొట్టన పెట్టుకున్నాడు. అప్పుడు పి. యస్ పి. నాయకుడు ప్రజాస్వామ్యానికి సేవచేస్తున్నాడా లేక ప్రజాస్వామ్యాన్ని పొడవడానికి బాకు అందిస్తున్నాడా?

ఇటీవలనే, గత పార్లమెంటు సమావేశంలో, పి. యస్ పి నాయకుడు శ్రీ యస్ జి గోరే, కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని డిమాండు చేశాడు; ఆ విధంగా రాజ్యాంగం యిచ్చిన ప్రాథమిక హక్కులను తుడిచివేయవలెనన్నారు

ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్నవారందరూ మన దేశంలో ప్రజాస్వామ్యం పురోభివృద్ధిని కాంక్షించేవారందరూ, ప్రజాస్వామ్య సంరక్షణకూ, విస్తరణకూ ఐక్యంగా ప్రయత్నాలు చేయాలి, ఐక్యంగా పోరాటాలు సాగించాలి ఇదీ చేయవలసినపని పదాడంబరముతో ఈ లక్ష్యం సాధింపబడజాలదు కానీవిషయంలో ప్రజాస్వామిక శక్తులను విచ్ఛిత్తి చేయుటలోనూ, ఐక్య ప్రజాపోరాటాలను తరచు విధ్వంసం చేయుటలోనూ, మాత్రమేతన గొప్పతనాన్ని గురించి చెప్పుకునే హక్కుమాత్రం పి యస్ పి కి నిజంగా ఉంది

విశాలమైన ప్రజాస్వామిక శక్తులను ఐక్యపరుస్తూన్న మహారాష్ట్రి సమితి నుండి విడిపోయింది శ్రీ అశోక మెహతా అందదండలతో బొంబాయి

ద్విభాషా రాష్ట్రం కావడం భాయమనుకుంది యీ పి. యస్ పి.

పశ్చిమ బెంగాల్‌లో గత జనరల్ ఎన్నికల్లో కమ్యూనిస్టులూ, తదితర అతివాదులతో కూడిన అతివాద ఐక్య సంఘటనలో చేరడంవలన పి. యస్ పి. కొన్ని స్థానాలు సంపాదించుకొంది ఆ తర్వాత ఆ ఐక్యసంఘటన నుండి విడిపోయి, తన కమ్యూనిస్టు వ్యతిరేక, ఐక్యవ్యతిరేకపూర్వపుధోరణి చేట్టి, విచ్ఛిన్నకరమైన పాత్రను నిర్వహించింది ఈ కాలంలో పశ్చిమ బెంగాల్‌లో చాలాప్రజాఉద్యమాలూ, ప్రజాపోరాటాలూ సాగాయి. పి యస్ పి ఇందుమించు ఈ ప్రతి ఒక్క ఉద్యమానికీ ద్రోహం చేసింది. నేడు ఈ పి. యస్ పి లో "కెలుగు" ఉంది, కాని యీ విషయంలో కూడా ఈ వెలుగు నిగ్గుబడేటిండీ, ప్రజలకు ఎబ్బెట్టు కలిగించేదీ. ఎన్నికల్లో కాంగ్రెసుకు వ్యతిరేకంగా, కమ్యూనిస్టులూ, తదితర అతివాదపార్టీలూ, ఐక్య సంఘటనగా ఉండేందుకు నిర్ణయించాయి; కాని పి. యస్. పి. మాత్రం వెలివేసి-ట్టు ఏకాకిగాఉండి అపఖ్యాతి పాలై, అగమ్యగోచరంలో బడుతోంది.

అస్సాం, ఒరిస్సా, బీహార్, ఉత్తర ప్రదేశ్, మైసూరు, తదితర రాష్ట్రాలలో కూడా పి యస్.పి. నాయకత్వం ప్రధానంగా యిదే వైఖరిని - అనగా కమ్యూనిస్టు వ్యతిరేక, విచ్ఛిన్నకర వైఖరి ప్రదర్శించింది. అటువంటి పాత్ర, అభివృద్ధి నిరోధక శక్తులకు మాత్రమే ఉపయోగపడ్తుందనీ, ప్రజాస్వామ్యపురోభివృద్ధిని ఆటంకపరుస్తుందనీ గుర్తించడం ఏమంత కష్టంకాదు. పి యస్. పి. యిప్పటికీ తన కున్న కలుకుబడిని, ఎక్కువగానే ప్రజాస్వామిక శక్తులకు వ్యతిరేకంగా ఉపయోగిస్తోంది చిరకాలం కొన్ని సందర్భాల్లో అభివృద్ధి నిరోధక శక్తులవైపు బహిరంగంగానే కొమ్ము కాస్తోంది.

గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకత, ప్రజాస్వామికోద్యమ విచ్ఛిన్నతా, తనకు మార్గదర్శకపంథాగాచేబట్టిన ఏ పార్టీ అయినా, సోషలిస్టు లక్ష్యాన్ని, ఎన్నటికీ పురోగమింపచేయలేదు. సోషలిస్టులక్ష్యం సరిగ్గా తద్వ్యతిరేకవిధానాన్నేకోరుతుంది అన్నిటికన్నా నిగ్గుతేరిన ప్రయోగాలకు నిలబడినట్టి శాస్త్రీయ భావాలపట్ల (అనగా ప్రపంచంలో మూడవ భాగంలో నూరుకోట్లమంది ప్రజల్లో సోషలిజం విజయధ్వజాన్ని నెలకొల్పిన శాస్త్రీయ భావాలు) విధేయతను కోర్తుంది సోషలిజం అన్నది ఒక సిద్ధాంతం మాత్రమే కాగు, నేడది సజీవమైన వాస్తవం, సోషలిస్టు లక్ష్య పురోగమనానికి అద్భుతమైన శక్తి, సోషలిస్టు, వ్యవస్థ సాధించిన, సుప్రభుత్వశ్చర్యములు కల్గించిన విజయాలు ముఖ్యంగా సోవియట్ యూనియన్ సాధించిన ఘన విజయాలు

కాని, సోషలిస్టు వ్యవస్థ సాధించిన యీ ఘనవిజయాలంటే పి ఎస్ పి కి ఏమాత్రం సరిపడదు, ఆ విజయాలు పి. ఎస్. పి. కి భయాందోళనలు కల్గిస్తున్నాయి. సోషలిస్టు దేశాలను గురించి పి యస్ పి. అగ్రనాయకుల ప్రసంగాలకూ, అమెరికన్ సామ్రాజ్యవాదం చేసే ప్రచారానికీ గల కుటుంబ బాంధవ్యాన్ని తెలుసుకోవాలంటే, ఎవరైనా రేడియో లో "వాయిస్ అమెరికా" ప్రచారాన్ని వింటే తెలుస్తుంది

కొన్ని సంవత్సరాల క్రితం హంగరీలో ఆధ్యుదయం నిరోధక విప్లవం సామ్రాజ్యవాదులచే రేకెత్తింపబడి ప్రోత్సహింపబడిందని అప్పుడు, హంగరీ సోషలిజానికి వ్యతిరేకంగా జరిగిన ఆ అభివృద్ధి నిరోధక విప్లవాన్ని బలపర్చడానికి పి ఎస్ పి ఏమాత్రం ఆలస్యం చేయలేదు అదేవిధంగా టిబెట్టులో లామాలలో ఉన్నత, అభివృద్ధినిరోధక తరగతి, సామ్రాజ్యవాదుల ప్రోత్సాహముతో తిరుగుబాటును ప్రారంభించింది

ఆ తిరుగుబాటుకు సామ్రాజ్యవాదుల ఏజెంటులైన యుఎస్. జార్జి పాటర్సన్ ప్రత్యక్షంగానే సహాయం చేశాడు. ఆ తిరుగుబాటును పి యస్ పి. పదహారణాలా బలపర్చింది. కాని క్యూబా, ఫైడల్ కాస్ట్రో సమస్య వచ్చేసరికి పి. యస్ పి. అక్కడ విప్లవాన్ని కనుకూలంగా బక్కమూతిపాట పాడలేదు. పభకం ప్రకారం, అమెరికా క్యూబాపై జరిపిన దాడిపట్ల సంపూర్ణమైన మౌనం వహించింది.

సిమెంటు ఫ్యాక్టరీలూ, ఉక్కు ఫ్యాక్టరీలూ సోషలిజం కాకపోతే, పి యస్ పి విధానాలూ, ఆచరణలూ కూడా సోషలిజానికి ఏ మాత్రం సంబంధించినవి కావు పైపైచ్చు ఆ పార్టీ విధానాలు, నిజమైన సోషలిస్టు భావాలు విస్తరిల్లే బాటను అటంకపరుస్తాయి, ప్రజాబాహుళ్యంలో సోషలిస్టు చైతన్యం పెంపొందడాన్ని నిరోధిస్తాయి ఒట్టి సిద్ధాంత గంద్రగోళములోనూ, కమ్యూనిస్టు వ్యతిరేక పిచ్చిలోనూ వారు కొట్టుమిట్టాడుతున్నారు ఈ పి యస్ పి నాయకులు ఎటువంటి సోషలిజాన్ని కోరుతున్నారో, దాని స్వరూపమెట్టిదో తెలుసుకోవడం కష్టం కాని, ఈ విషయంమాత్రం స్పష్టం వారు సోషలిస్టులక్ష్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు, అభివృద్ధి నిరోధకశక్తులకు సౌఖ్యాన్ని చేకూరుస్తున్నారు

తటస్థ విధానంపట్ల నామమాత్ర సానుభూతి

తటస్థ విధానంపట్ల పి. యస్ పి. నాయకత్వానికి గల కపటప్రేమకు ఎవరికీ మోసగించలేదు. భారతదేశ విదేశాంగ విధానంలో తటస్థ విధానమనేది ఒక అంశమని మనందరికీ తెలుసు. ఆ విధానముద్వారా, మనదేశం తన స్వంత పద్ధతిలో ప్రపంచశాంతినిపరిరక్షించుపనిలో ఉత్సాహానికి తోడ్పడుతూంది. కాని ప్రారంభంనుండీ యీ విధానంపై పార్లమెంటులో పి. యస్ పి నాయకుడు ఆచార్య కృపలానీ దాడిచేస్తున్నాడు. పంచశీల "పాపభూయిష్ఠం నుండి ఉద్భవించిందని" ఆయన వర్ణించారు ఆచార్య కృపలానీ ఈ అర్థరహితమైన మాటలు మాట్లాడినప్పటి నుండి, పి యస్ పి నాయకులు తటస్థ విధానాన్నీ, ఆ విధానంలో ప్రజలకు గల విశ్వాసాన్నీ సడలింప చేయడాన్ని ఏ మాత్రం సరిచేయలేదు.

సీటోనంటి దురాక్రమణపూరిత సైనిక కూటములల్లో భారతదేశం చేరాలని ఎవరైనా బహిరంగంగా ప్రచారం చేయడం మన దేశంలో అంత సులువైన విషయం కాదనుకోండి. అయినప్పటికీ, భారత దేశానికీ, సోవియట్ యూనియన్‌కూ, తదితర సోషలిస్టుదేశాలకూ గల మిత్రత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి పి యస్ పి ఏవిధంగా అవిరామంగా పనిచేసిందో రికార్డు వుంది, అదేవిధంగా పాశ్చాత్య దేశాలతో సంబంధాలు పెంచుకు గూడా పోతున్నదీ ఆ ఉత్పత్తిని సృష్టించే క్రుషిజీవుల చేతవాలే. దేశపరిస్థితులు మెరుగుగాక, ఆహారోద్యమంలో నీరసించిపోతున్నదీ "యంత్ర భూతాల కోరలతోనే కార్మికధీనులే!"

"ఇల్లేస్పర్గం కడుపే కైలాసం" మన్నట్లు ఇనప్పెట్టెలు నింపడమే తమ పరమావధిగా పెట్టుకొన్న పెట్టుబడిదారులవల్లనే ఈ పరిస్థితి వచ్చిందంటే క్షమించడానికి వీల్లేకపోయినా ఆశ్చర్యపడేందుకు కారణాంతరం ఆస్కారం కల్గుచున్నది కాని "సోషలిస్టు తరహా సమాజం" ఈ ధ్యేయమని ప్రకటించుకొన్న ప్రభుత్వం ఆధ్వర్యాన నడిచే పరిశ్రమల్లో కూడా కార్మికులస్థితి "దొందు దొందే"గా వుంటున్నదీ అంటే విడ్డూరం కాదా మరి!

ఉదాహరణకి, బెంగుళూరులోని హిందూస్తాన్ యంత్రపరికరాలనిర్మాణ పరిశ్రమనే తీసుకొందాం ఇది ప్రభుత్వ రంగంలో నిర్మించిన పరిశ్రమ

ఈ పరిశ్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వ మొక కంపెనీని ఏర్పరచింది. ఆ కంపెనీ పరిశ్రమ వ్యవహారాలన్నింటినీ చూస్తుంటుంది

ఒక స్విట్జర్లండు సంస్థతో కలసి నిర్మించబడిన ఈ పరిశ్రమ 1956 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించింది

యంత్రపరికరాలను తయారుచేసే యంత్రాలను ఈ సంస్థ తయారుచేస్తుంది. ప్రప్రథమంలో ఈ పరిశ్రమలో భారత సాంకేతికనిపుణులకు లాగానే కార్మికులకుకూడా శిక్షణనిచ్చారు. ఒక్క స్విట్జర్లండు వ్యక్తి చేసేపని భారతీయులు కలుగుకొని సమానంగా వుండేవన్నదు కాని "ఇది నా పరిశ్రమ" అనే పట్టుదలతో భారత కార్మికులు తమ నైపుణ్యాన్ని అచిరకాలంలో పెంచుకొన్నారు. ఇప్పుడు ముగ్గురు భారతీయులు ఇద్దరు స్విస్ జాతీయులకు సమానమయ్యారు. కొన్ని శాఖల్లో భారతీయుల ప్రతిభ మించింది కూడా

రెండవ ప్రణాళికాంతానికి ఏటా 400 యంత్రాలు ఉత్పత్తి చేయాలనేది ప్రణాళిక లక్ష్యం ఆలక్ష్యం 1957 - 58 సంవత్సరంలోనే సాధించింది 1959 - 60 లో 702 యంత్రాలను ఉత్పత్తి చేసింది 1960 - 61 లో 1002 యంత్రాలు ఉత్పత్తిఅయ్యాయి. కార్మికుల ఉత్పత్తి! ఎంతో కొన్ని విజయాలను సాధించగలదో ఈ ఉత్పత్తే రుజువు చేస్తున్నది

ఈ విజయాలను ధారాపాతంగా వివరించాలంటే అన్నళాలుకు, లాభా

(మిగతా 6వ పేజీలో)

విశాలాంధ్ర

ప్రభుత్వరంగంలో కార్మికుల దీనావస్థ

భారతదేశం పారిశ్రామిక పరంగా అభివృద్ధి కార్మికుల ఉత్పత్తికి పెరుగుతున్నది మొత్తంగా ఉత్పత్తి పరిమాణమూ వృద్ధిపొందుతున్నది పెట్టుబడిదారులు లాభాలూ ఇనుమడింపుతూనే వున్నాయి నిండుతూన్న సంచులు విప్పడానికి బట్టీ పెట్టుబడి రూపంలో కెచ్చించి ఇంకా లాభాలు గుంజుకొంటూనే వున్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రవాహంలా సాగిపోతూనే వున్నది

ఇంతా సాగకుండా ఆగిపోతున్నదీ, కొన్ని సరుకుల్లో కుదించుకు గూడా పోతున్నదీ ఆ ఉత్పత్తిని సృష్టించే క్రుషజీవుల చేతవాలే. దేశపరిస్థితులు

వై. కోటేశ్వరిరావు

మెరుగుగాక, ఆహారోద్యమంలో నీరసించిపోతున్నదీ "యంత్ర భూతాల కోరలతోనే కార్మికధీనులే!"

"ఇల్లేస్పర్గం కడుపే కైలాసం" మన్నట్లు ఇనప్పెట్టెలు నింపడమే తమ పరమావధిగా పెట్టుకొన్న పెట్టుబడిదారులవల్లనే ఈ పరిస్థితి వచ్చిందంటే క్షమించడానికి వీల్లేకపోయినా ఆశ్చర్యపడేందుకు కారణాంతరం ఆస్కారం కల్గుచున్నది కాని "సోషలిస్టు తరహా సమాజం" ఈ ధ్యేయమని ప్రకటించుకొన్న ప్రభుత్వం ఆధ్వర్యాన నడిచే పరిశ్రమల్లో కూడా కార్మికులస్థితి "దొందు దొందే"గా వుంటున్నదీ అంటే విడ్డూరం కాదా మరి!

ఉదాహరణకి, బెంగుళూరులోని హిందూస్తాన్ యంత్రపరికరాలనిర్మాణ పరిశ్రమనే తీసుకొందాం ఇది ప్రభుత్వ రంగంలో నిర్మించిన పరిశ్రమ

ఈ పరిశ్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వ మొక కంపెనీని ఏర్పరచింది. ఆ కంపెనీ పరిశ్రమ వ్యవహారాలన్నింటినీ చూస్తుంటుంది

ఒక స్విట్జర్లండు సంస్థతో కలసి నిర్మించబడిన ఈ పరిశ్రమ 1956 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించింది

యంత్రపరికరాలను తయారుచేసే యంత్రాలను ఈ సంస్థ తయారుచేస్తుంది. ప్రప్రథమంలో ఈ పరిశ్రమలో భారత సాంకేతికనిపుణులకు లాగానే కార్మికులకుకూడా శిక్షణనిచ్చారు. ఒక్క స్విట్జర్లండు వ్యక్తి చేసేపని భారతీయులు కలుగుకొని సమానంగా వుండేవన్నదు కాని "ఇది నా పరిశ్రమ" అనే పట్టుదలతో భారత కార్మికులు తమ నైపుణ్యాన్ని అచిరకాలంలో పెంచుకొన్నారు. ఇప్పుడు ముగ్గురు భారతీయులు ఇద్దరు స్విస్ జాతీయులకు సమానమయ్యారు. కొన్ని శాఖల్లో భారతీయుల ప్రతిభ మించింది కూడా

రెండవ ప్రణాళికాంతానికి ఏటా 400 యంత్రాలు ఉత్పత్తి చేయాలనేది ప్రణాళిక లక్ష్యం ఆలక్ష్యం 1957 - 58 సంవత్సరంలోనే సాధించింది 1959 - 60 లో 702 యంత్రాలను ఉత్పత్తి చేసింది 1960 - 61 లో 1002 యంత్రాలు ఉత్పత్తిఅయ్యాయి. కార్మికుల ఉత్పత్తి! ఎంతో కొన్ని విజయాలను సాధించగలదో ఈ ఉత్పత్తే రుజువు చేస్తున్నది

ఈ విజయాలను ధారాపాతంగా వివరించాలంటే అన్నళాలుకు, లాభా

(మిగతా 6వ పేజీలో)

ఉమ్మడి మార్కెట్టు తెరవెనుక గల రాజకీయ లక్ష్యాలు

[ఉమ్మడి మార్కెట్టులో తానుచేరే సమస్యను ఇదమిద్ధంగా తేల్చుకోలేక బ్రిటను సతమతమవుతోంది ఈ ఉమ్మడిమార్కెట్టులో బ్రిటను చేరితే భారతదేశానికి జరిగే ప్రమాదభరిత నష్టం గురించి లోగడ వ్యాసాల్లో వివరించిన విషయం పాఠకులకు విదితమే ఉమ్మడి మార్కెట్టు తెరవెనుక పాశ్చాత్యరాజ్యాల లక్ష్యాలేమిటో వివరించబడిన యీ వ్యాసాన్ని 'న్యూ టైమ్సు' పత్రికనుండి పాఠకులకందజేస్తున్నాం. —సం]

పశ్చిమయూరపు రెండు వ్యాపార సమూహాలు పోటీపడుతున్నట్లు కనిపిస్తోంది. ఉత్పత్తి పెరుగుతూనే ఉన్నాయి ఆయా దేశాలలో కూడింది ఉమ్మడి మార్కెట్టు, ఏడుదేశాలతో కూడిందేమో స్వేచ్ఛా వ్యాపార ప్రాంతం - ఇవి ఆ రెండు సమూహాలు తమధ్య ఉమ్మడిమార్కెట్టు ఎక్కువగా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఉమ్మడి మార్కెట్టు దేశాల్లో పశ్చిమ జర్మనీ యీ మార్కెట్టును గురించి మరీ పాటు ప్రారంభించింది ఉమ్మడి మార్కెట్టులో బ్రిటనుకు చోటకు సిద్ధిగా అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఆ దేశానికి సలహా యిచ్చినప్పటికీ పశ్చిమ జర్మనీ "మందడుకు" కేన్నెడీ కెన్నెడీ సలహాను పాటించడానికి మార్టిన్ ప్రభుత్వం రాజకీయం ఎక్కువ జటిలాంశాలు చూపుతున్న విషయం స్పష్టం.

ఈ సమస్య, కేవలం వ్యాపార సమస్య మాత్రమే కాదు; దీని వెనుక ఖచ్చితమైన రాజకీయ ప్రయోజనాలున్నాయి. ఈ నేపథ్యమేమ్యులతో గల రాజకీయ స్వరూపాలు తెలుసుకోగా దగినవి, ఎందుకల్లనంటే, ఉమ్మడి మార్కెట్టులో బ్రిటను చేరితే ఆ సంస్థ శక్తివంతమైన నిర్మాణయంత్ర సంస్థగా రూపొందుతుంది, దాంతో ఆ సంస్థలో ముఖ్యంగా పశ్చిమ యూరపు అన్ని ప్రధాన దేశాలు చేరినట్లవుతుంది.

ఉమ్మడి మార్కెట్టు ప్రారంభదశలో సున్నపుడు, ఆ సంస్థనాయకులు ఖచ్చితమైన వ్యూహా లక్ష్యాలను అనుసరించినట్లు వారు దాచుకోకుండా చెప్పారు పశ్చిమ యూరపులో ఆరు రాజ్యాలు ఉమ్మడి మార్కెట్టును నాటోకూటమి ఆర్థిక ప్రాంతంగా భావించాయి.

ఈ మార్కెట్టుకు సంబంధించిన దేశాల పాలకవర్గంలో కొంతమంది స్పష్టంగానే తమ లక్ష్యాలను వెల్లడించారు. ఉదాహరణకు పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రి, ప్రముఖుడూ అయిన ప్రొఫెసర్ ఎర్హార్డ్, జూలై 1959 లో ఫ్రెయిబర్గ్ విశ్వవిద్యాలయంలో దేశ న్యాయశాస్త్రం సదస్సులో నివేదికలో యీ విధంగా ఉంది ఈ యూరపు ఆర్థిక కూటమి "యూరపు రాజకీయ పరిణామ మార్గంలో ఒక ప్రముఖ ఘట్టం" నీవి అంత్యలక్ష్యం ఏమిటనగా, యూరపు సంయుక్త రాష్ట్రాలను ఏర్పరచడంగా" మాత్రమే భావించబడ్తోంది.

ఒక రాజకీయ కూటమికి ముందుగా కావలసిన ఆర్థిక పరిస్థితులను సృష్టించడం అవసరమని యీ ఉమ్మడి మార్కెట్టును ఏర్పరచడమైనదని పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రి చెప్పాడు. అయన నింకా యీ విధంగా చెప్పాడు: "యూరపునంతా సమైక్యం చేయాలనే విధానంలో, యీ ఆర్థిక పరిస్థితులను గురించి జాగరూకత ఎల్లప్పుడూ రూపుకట్టలేదు. యూరపు ఆర్థిక కూటమి విఫలమైన ఫలితంగానూ, కేవలం ఆర్థిక కూటమిని ఏర్పరచాలని చేసిన నిరుత్సాహకర ప్రయత్నాల వలనా, ఈ ఉమ్మడి మార్కెట్టు ఉద్భవించిందని చెప్పవచ్చు."

ఫ్రాన్సులో అప్పటి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పినే చెప్పిందిది వాస్తవమైన ఆర్థిక కూటమిగా కన్పిస్తూ, పొలిటికల్ యూనియన్ వలనకలిగిన నిరోధాలను దాటడానికి చేసుకున్న రాజకీయ సంధిగానే దీన్ని పేర్కొనవచ్చు. యూరపు ఆర్థిక కూటమి కమిషన్ అధ్యక్షుడు వాల్టర్ హాల్‌స్టీన్ యింకా స్పష్టంగా యిట్లా చెప్పాడు

యూరపును సమైక్యం చేయుటలో గల అంతిమ లక్ష్యం ఏమిటనగా, ఉరల్ పర్వతాల వరకూ స్వేచ్ఛా, ఐక్యయూరపును ఏర్పరచడం

ఉమ్మడిమార్కెట్టును ఏర్పరచడంలో పాశ్చాత్యరాజకీయ వాదులకుట్టి లక్ష్యాలన్నవో పై ప్రకటనలో తెలియ చేస్తున్నాయి ఈ లక్ష్యాలే, ఉమ్మడి మార్కెట్టు సంస్థ నిర్మాణంలో ప్రతిబింబిత మయ్యాయి. ముఖ్యంగా, ఉమ్మడి మార్కెట్టు స్థాపన జరిగిన సంధిలో గల మరకులు, కేవలం మామూలు వాణిజ్యసంస్థలో ఉండడం అసాధారణం.

ఉమ్మడి మార్కెట్టు సంస్థ షరతులు

ఈ సంధిపై సంతకాలు చేసిన ఆరుదేశాలూ, వాణిజ్యంలో ఒకరికొకరికిగల అడ్డంకులను తొలగించుకోవడం వరకేగాక, వారంతకన్నా ఎక్కువ బాధ్యతను స్వీకరించారు వారు, తమ ఆర్థిక విధానంలో ఉత్పన్నమయ్యే పెద్ద సమస్యల్లో తమదేశీయ సార్వభౌమాధికారాన్ని కూడా వదలుకునేందుకు ప్రతిన బూనారు, పరిష్కారనిమిత్తం అపెద్ద సమస్యలను "యూరపు ఆర్థికకూటమి కమిషన్ (యూరపు ఎకనామిక్ కమ్యూనిటీ కమిషను) అనే "దేశ